క్లుప్తంగా

జాబ్‌మేళాలో పది మందికి ఉద్యోగాలు



సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన జాబ్‌మేళాలో పది మంది యువతీ, యువకులకు ఉద్యోగాలు దక్కాయి. స్థానిక నేతాజీ డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్ మేళాలో సుమారుగా వందమంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 10 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీధర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ రేశం శ్రీకాంత్ చేతులమీదుగా నియామక పత్రాలు అందశారు.

11న స్పాట్ అడ్మిషన్లు

సిరిసిల్లకల్చరల్: తంగళ్లపల్లి ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి అర్హులైన గిరిజన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శకుంతల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల గిరిజన బాలికలు ఒరిజినల్ విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలు, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈనెల 11న ఉదయం10 గంటలకు నిర్వహించే స్పాట్ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9032170654 సెల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కోడెల సంరక్షణలో విఫలం



గోశాలను పరిశీలిస్తున్న ప్రతాప రామకృష్ణ

వేములవాడఅర్బన్: కోడెల సంరక్షణలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. తిప్పాపూర్ గోశాలలోని కోడెలను శుక్రవారం బీజేపీ నాయకులతో పరిశీలించారు. నాలుగు వందలు ఉండే గోశాలలో పరిమితికి మించి 1300 కోడెలు ఉంచడం ఎందుకన్నారు. కోడెలతో ఆదాయం వస్తుందని చూస్తున్నారే తప్ప భక్తి భావం లేదన్నారు. కనీస సదుపాయాలు, కోడెల పెంపకంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కోడెల పరిస్థితి ఇలాగే ఉంటే బీజేపీ తరపున పెద్ద ఎత్తున కార్యకర్తలతో గోశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయకులు కుమ్మరి శంకర్, వివేక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములవాడఅర్బన్: ప్రభుత్వం రెండు డీఏలు ప్రకటించడంపై వేములవాడ మండల ప్రజాపరిషత్‌లో జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, ఎంపీవో వజీర్ అహ్మద్, విజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

'రైతులపై కేసులు అప్రజాస్వామికం'



ముస్తాబాద్: ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పదినెలలుగా ఉద్యమాలు చేస్తున్న పెద్ద జన్వాడ రైతులపై కేసులు అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పర్యావరణానికి ముప్పుగా మారిన ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ ప్రజలు ఉద్యమిస్తే పోలీసులు విచక్షణరహితంగా లాఠీచార్జీ చేసి గాయపరిచారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, చెవుల మల్లేశ్, ముక్క మల్లయ్య తదితరులున్నారు.

క్రీడాకారులకు సర్టిఫికెట్లు



వేములవాడ: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపులో శిక్షణ పొందిన క్రీడాకారులకు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాణి లింగారెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోచ్ డి.శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఆగం రావ్, ఉపాధ్యక్షులు మహేందర్‌గౌడ్, మనోహర్ రావు, మురళీధర్‌రావు, క్యాంపు ఇంచార్జులు పెద్ది రాజు, శ్రీకాంత్‌రెడ్డి, రాజు, నవీన్‌పటేల్, నిఖిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో వసతులేవి?

- తంగళ్లపల్లిలోనే 7 గురుకులాలు
- వసతులు లేక విద్యార్థుల ఇబ్బంది
- త్వరలో తరగతులు ప్రారంభం కానుండటంతో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్



గురుకులంలో అస్వస్థతకు గురైన విద్యార్థులను పరిశీలిస్తున్న వైద్యులు, అధికారులు (ఫైల్)

తంగళ్లపల్లి: బడుగు బలహీన వర్గాల పిల్లలకు వసతి కల్పించి పౌష్టికాహారం అందిస్తూ ఉచితంగా పుస్తకాలు, దుస్తులు ఇచ్చి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం గురుకులాలకు శ్రీకారం చుట్టింది. కానీ వాస్తవానికి అందుకు భిన్నంగా ఉన్నాయన్న ఆరోపణలున్నాయి. గురుకులాల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారనే ఘటనలు కోకొల్లలు. ప్రభుత్వ ఆశయం గొప్పదే అయినా ఆచరణలో లోపాలు కనిపిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు కనీస వసతులు, సౌకర్యాలు కల్పించాలని సూచిస్తున్నారు.

జిల్లాలో 39 గురుకుల విద్యాలయాలు..

జిల్లాలో 13 మండలాలు ఉండగా జిల్లావ్యాప్తంగా 39 గురుకులాలు ఉన్నాయి. ఆయా గురుకులాల్లో సుమారు 14వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అన్ని మండలాలతో పోల్చితే కేవలం తంగళ్లపల్లి మండలంలోనే అత్యధికంగా 7 గురుకులాలు ఉన్నాయి. వాటికి తోడుగా కేంద్రియ విద్యాలయం కూడా ఇటీవల మండలంలోని పద్మనగర్‌లో ఏర్పాటుచేసి ప్రారంభించారు.

సమస్యలు ఇలా..

తంగళ్లపల్లి మండలకేంద్రంలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, ఫైన్ ఆర్ట్స్ అకాడమీ, మైనారిటీ బాలికల పాఠశాల కళాశాల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మిగతా గురుకులాల్లో విద్యార్థులు స్నానం చేసేందుకు వేడి నీటి సౌకర్యం లేదు. సరిపడా టాయిలెట్లు, స్నానపు గదులు లేక ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదుల్లో కూర్చునేందుకు బెంచీలు, డైనింగ్ హాళ్లలో డైనింగ్ టేబుళ్లు లేవు. కొన్ని గురుకులాల్లో డార్మెటరీలు లేకపోవడంతో తరగతి గదిలోనే సామగ్రిని సర్దుకొని, ఉదయం తరగతి గదిలా రాత్రికి నిద్రించడానికి వాడాల్సి వస్తోంది. శుభ్రమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్‌లు ఏర్పాటు చేయకపోవడంతో మరిన్ని గురుకులాల్లో ఇబ్బందిగా మారుతోంది. ప్రభుత్వం అందించే దుస్తులు, బ్లాంకెట్లు, శానిటరీ హెల్త్‌కిట్లు అందించడంలో ఆలస్యం జరుగుతోంది. పౌష్టికాహారం అందించడంలోనూ అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కలుషిత ఆహారం తిని విద్యార్థులు తరుచూ రోగాలబారిన పడుతున్న ఘటనలు కూడా వెలుగు చూశాయి. గురుకులాల్లో ఆరోగ్య సిబ్బందిని నియమించడంలోనూ తాత్సారం జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



గురుకుల పాఠశాల, కళాశాలలు నిరుపేదల పిల్లల కోసం ఏర్పాటు చేశారు. వారికి అన్ని వసతులు కల్పించి పౌష్టికా హారం అందిస్తూ విద్య అందించడమే లక్ష్యం. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. అన్ని వసతులు కల్పించాలి. – ప్రశాంత్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి

అధికారుల పర్యవేక్షణ లోపం



గురుకులాల ఏర్పాటు గొప్పదే అయినా ఆచరణలో లోపాలు కనిపిస్తున్నాయి. గురుకులాలపై ప్రభుత్వం, అధికారుల పర్యవేక్షణ లోపంతోనే వసతులు, సౌకర్యాలు కల్పించడం లేదు.
కంచర్ల రవి గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్

పలుసార్లు విన్నవించినా ..



గురుకులాల్లో సమస్యలు పరిష్కరించేందుకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎన్ని పోరాటా లు చేసినా, పలుసార్లు విన్నవించినా మార్పురావడం లేదు. ప్రభుత్వాలు వి ద్యార్థుల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదు.
–ప్రవీణ్, భీమ్ ఆర్మీ విద్యార్థి నాయకుడు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



చందుర్తి : నర్సింగాపూర్‌లో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు



ఎల్లారెడ్డిపేట : సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

చందుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన అందుతుందని మండలంలోని సనుగుల, నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేశ్, జలందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సనుగుల, నర్సింగాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా శుక్రవారం ర్యాలీ, బస్టాండ్ ప్రాంగణంలో మానవహారం నిర్వహించి, విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందన్నారు. మాజీ ఉపసర్పంచ్ కాసారపు శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లంతకుంట గణేశ్, ప్రధానోపాధ్యాయులు రేగొండ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఉపాధ్యాయులు అంబటి శంకర్, కారం రాజ్‌కుమార్ గంగాభవాని, అంగన్‌వాడీ కార్యకర్త కాదాసు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. లింగంపల్లిలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు హెచ్‌ఎం ఊరడి రవి, సెస్ డైరెక్టర్ దేవరాజం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకు శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి రాణి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండలంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధిహామీ పనులు జరుగుతున్న చోటకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు మనోహర్‌రెడ్డి, భవాని, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్లు సుమ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందని, ఎంపీడీవో సత్తయ్య, మండల విద్యాధికారి కృష్ణహరి అన్నారు. మండలంలో బడిబాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సాధించిన విజయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో బడిబాట ర్యాలీలు తీశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి అన్నారు. మండలంలో బడిబాట గ్రామసభలను నిర్వహించారు. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాణి, విద్యాశాఖ సిబ్బంది, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు విద్యార్థులకు అందుతాయని ప్రధానోపాధ్యాయుడు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమాలు నిర్వహించారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు మేకల పావని, దూస గోవర్ధన్, బాలగౌడ్, ప్రేమలత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని హరిహర పుత్ర అయ్యప్ప ఆలయంలో సత్య నారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యా రు. ద్వారతోరణం, హోమాలు, పూర్ణాహుతి, సా మూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.

హద్దురాళ్లు తొలగించిన ముగ్గురిపై కేసు



వేములవాడరూరల్: వేములవాడ మండలం నాగాయపల్లిలో వ్యవసాయభూమి హద్దురాళ్లు తొలగించి పైప్‌లైన్ పగులగొట్టిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వేములవాడరూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. కటంగూరి సుజాతకు సంబంధించిన భూమిలో ఆమె లేని సమయంలో ముదుగంటి స్వాతి, ముదుగంటి జానకీబాయి, రొండి శంకరయ్య ట్రాక్టర్‌తో హద్దురాళ్లు తొలగించి పైపులను పగులగొట్టారు. ఈ మేరకు సుజాత ఫిర్యాదుతో శుక్రవారం సంఘటన స్థలానికి వెళ్లిన సీఐ విచారణ చేపట్టారు. సీఐ ఆదేశాలతో ఎస్ఐ అంజయ్య.. సదరు ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

ఆర్డీవో కారును ఢీకొన్న మరో కారు

వేములవాడఅర్బన్: ఆర్డీవో కారును మరో కారు ఢీకొన్న ఘటన నందికమాన్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. వేములవాడ నుంచి ఆర్డీవో కారు సిరిసిల్లలోని కలెక్టరేట్‌కు వెళ్తుండగా నందికమాన్ వద్ద సిరిసిల్ల నుంచి వస్తున్న మరో కారు ఢీకొట్టింది. ఆర్డీవో కారులో డ్రైవర్ మాత్రమే ఉండగా ఎలాంటి గాయాలు కాలేదు.

సంక్షిప్త వార్తలు

● రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తా

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట ప్యాక్స్ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తానని ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన హైకోర్టు ఉత్తర్వుల మేరకు తిరిగి ప్యాక్స్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్యాక్స్ కార్యదర్శి సీహెచ్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, డైరెక్టర్లు నాయిని నవీన్ రెడ్డి, నరసింహారెడ్డి, వసంత, సుధాకర్ రెడ్డి, చల్ల నవీన్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయండి

ఎల్లారెడ్డిపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గరిపెల్లి ప్రభాకర్ అన్నారు. నారాయణపూర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు.

ఇల్లంతకుంట: మోదీ పాలనలో బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడిచర్ల రాజు అన్నారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. పల్లె దవాఖాన ఆవరణలో పార్టీ కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, దొసొట్టి శ్రీనివాస్, మామిడి హరీశ్, ముత్తవ్వ, పాల్గొన్నారు

కోనరావుపేట: ప్రధాని మోదీతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ అన్నారు. దేశ ప్రధానిగా మోదీ 11 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని నిమ్మపల్లిలో మొక్కలు నాటారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేశ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల కిష్టస్వామి, తీగల రవీందర్ గౌడ్, బైరగోని సురేశ్‌గౌడ్, బర్కం రమేశ్, చీకటి మధు, కూస సురేశ్, జయశ్రీ, శ్రీకాంత్, వెంకటేశ్, తిరుపతి, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: ప్రధాని మోదీ పాలనే దేశానికి రక్ష అని బీజేపీ సీనియర్ నాయకుడు వాసాల రమేశ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం కార్యకర్తలతో రివ్యూ నిర్వహించారు. మోదీ పాలనలో దేశంలో అన్ని రంగాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్, ఉదారి నర్సింహాచారి, గుడి రవీందర్‌రెడ్డి, రాజూరి కిరణ్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

● 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

వేములవాడరూరల్: వేములవాడ మండలం హన్మాజీపేట రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, వికసిత్ క్రుషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంశుక్రవారం నిర్వహించారు. ప్రొ. జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు వివరించారు. శాస్త్రవేత్తలు డా. అరుణ్ బాబు, డా.పి. మాధవి, డా.మహేశ్, ప్రభాకర్, ఏవో వినీత, స్కూల్ హెచ్‌ఎం శ్రీకాంత్ రావు,సెస్ డైరెక్టర్ దేవరాజం, ఏఈవో ఫజులొద్దీన్, మహిళలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట:మండలంలోని వల్లంపట్ల రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కే కనక దుర్గ పచ్చిరొట్ట ఎరువుల వాడకం, వాటి లాభాలు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త కే భవ్య, క్లస్టర్ గ్రామాల రైతులు, మండల వ్యవసాయ అధికారి ఎం సురేశ్‌రెడ్డి, బి ప్రేమ్ సాయిరెడ్డి, ఏఈవోలు రవళి, జ్యోతి, లలిత, అర్చన, అభిషేక్, గంగ, తదితరులు పాల్గొన్నారు

● రుద్రంగి ఎస్సైగా మోతీరామ్



రుద్రంగి: రుద్రంగి ఎస్సైగా మోతీరామ్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వేములవాడ టౌన్ ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై వచ్చి రుద్రంగి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన సిరిసిల్ల అశోక్ ఇల్లంతకుంట ఎస్సైగా బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ఎస్సై మోతీరామ్ మాట్లాడారు.

● ఇల్లంతకుంట ఎస్సైగా అశోక్



ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండల ఎస్సైగా సిరిసిల్ల అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు రుద్రంగి ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇల్లంతకుంట ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్సై కే శ్రీకాంత్ బదిలీపై ఎల్‌ఎండీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు.

● సీసీ కెమెరాలు ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని కిషన్‌దాస్‌పేటలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు సీసీ కెమెరాలలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై ఎస్సై రమాకాంత్ ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో కోతులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇళ్లపైకి ఎక్కి ఇంటి పెంకులను తొలగిస్తున్నాయి. వాటిని దూరంగా పంపేందుకు ప్రయతిస్తున్న వారిపై దాడులు చేస్తున్నాయి. కోతులు ఇళ్లలోకి రాకుండా కొందరు ఇంటి చుట్టు జాలీలు చేయించుకుంటున్నారు. వానరులను ఊరు దాటించాలని పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి, ఎల్లారెడ్డిపేట: సెల్‌నంబర్: 8074541033

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి



తంగళ్లపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ జయంత్ కుమార్



గంభీరావుపేట : ముస్తఫానగర్‌లో దరఖాస్తులు అందిస్తున్న రైతులు

తంగళ్లపల్లి: భూ సమస్యల పరిష్కారానికే భూభారతి అని, రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, తహసీల్దార్ జయంత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి భూ సమస్యలున్నా పరిష్కరిస్తామన్నారు. ధరణిలో ఉన్న లోటుపాట్లను భూభారతి ద్వారా పరిష్కరించుకోవచ్చనప్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల పర్శరాములు, అరెపల్లి బాలు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్‌లో భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి భూసమస్యలపై అర్జీలు భారీగా వచ్చాయి. బారులు తీరి రైతులు అర్జీలు అందించారు. తహసీల్దార్ మారుతిరెడ్డి రైతులకు చట్టంపై అవగాహన కల్పించారు.

ఎల్లారెడ్డిపేట: భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. అక్కపల్లి, పదిరలో నిర్వహించిన భూభారతి సదస్సులలో పాల్గొన్నారు. తహసీల్దార్ సుజాత, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, బుచ్చాగౌడ్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్, రాజు, ఎల్లయ్య, భూంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తహసీల్దార్ సురేశ్ అన్నారు. మండలంలోని బందనకల్, గూడూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను శుక్రవారం నిర్వహించారు. నాయబ్ తహసీల్దార్ అపర్ణ, ఆర్‌ఐలు సుమలత, రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని సిరికొండ, గాలిపెల్లి, గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ ఎంఫరూక్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కోనరావుపేట: మల్కపేట, నిజామాబాద్‌లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహసీల్దార్ వరలక్ష్మి ఆధ్వర్యంలో మల్కపేటలో, డెప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో సదస్సు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. మలకపేటలో 46 దరఖాస్తులు, నిజామాబాద్‌లో 38 దరఖాస్తులు కలిపి మొత్తం 84 దరఖాస్తులు వచ్చాయి. ఆర్‌ఐలు ప్రవీణ్, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

వీర్నపల్లి: భూభారతి-రెవెన్యూ సదస్సులు మండలంలో ముగిసినట్లు మండల తహసీల్దార్ ముక్తర్ పాషా తెలిపారు. మండలంలో మొత్తం 379 దరఖాస్తులు వచ్చాయన్నారు. రెవెన్యూ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



ఇల్లంతకుంట : పత్తికుంటలో భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోనరావుపేట: మరిమడ్లలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ 15 వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షురాల గడ్డం లత, సిరిగిరి నవత, ఇటికల మౌనిక, సిలుముల రాజు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల కల సాకారమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. మండలంలోని జిల్లెల్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన తొటి తిరుపతికి రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ అరెపల్లి బాలు, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మరిమడ్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కొమ్ము బాబు, సింగం నారాయణ, పుల్కం మల్లేశం,రాజ మల్లేశం, జింక శ్రీనివాస్, తొట్ల పర్శరాములు, కడకుంట్ల శంకర్, లక్కం శ్రీనివాస్, ఏఈ సాయిప్రియ, కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: పేదలందరికీ గూడు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. గూడూరులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీడీవో బీరయ్య, నాయకులు బీసీ సెల్ మండల అధ్యక్షుడు శీల ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ భాను, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: పత్తికుంటపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో వై శశికళ, హౌసింగ్ ఏఈ శ్రీజ, గుడిసె ఐలయ్య, జీపీ కార్యదర్శి సాయిసుధ, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరైన ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి అన్నారు. మండలంలోని దుమాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. గృహనిర్మాణశాఖ ఏఈఈ చైతన్య, నాయకులు రవి, గంట బుచ్చాగౌడ్, మెండే శ్రీనివాస్, పాల్గొన్నారు.